సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం । 12 । ఏప్రిల్ । 2023



కొల్లేరు సమస్యలు పరిష్కరించండి
కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. 8లో ▸



కాళిదాసుకు రంగస్థల పురస్కారం
ఏలూరుకు చెందిన రంగస్థల కళాకారుడు గరికపాటి కాళిదాసుకు వైకే నాగేశ్వరరావు స్మారక రంగస్థల పురస్కారం లభించింది. 8లో ▸

'మంగు'తో కుదేలైన మామిడి రైతు
మామిడి పంటలో ప్రతికూల వాతావరణం రైతుల ఆశలను చిదిమేసింది. మంగు తెగులు వల్ల రైతులు భారీగా నష్టపోయారు. మామిడి ధర పతనంతో రైతులు డీలా పడ్డారు. 8లో



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధవారం సాయంత్రం)	సహరి (గురువారం వేకువజాము)
భీమవరం	6.25	4.28
తాడేపల్లిగూడెం	6.27	4.37
నరసాపురం	6.26	4.27

న్యూస్‌రీల్

రైల్వే సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం



రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మంత్రి కారుమూరి

అత్తిలి: ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. తణుకు నియోజకవర్గ రైల్వే సమస్యల పరిష్కారంపై చర్చించారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు. అత్తిలి రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ కోసం గతంలో రెండు పర్యాయాలు వినతులు ఇచ్చారని, రైళ్ల హాల్ట్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మంత్రికి మరోసారి వినతి పత్రం అందజేశారని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్‌పై సానుకూల నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు.

మావుళ్లమ్మను దర్శించుకున్న బాల బ్రహ్మానంద స్వామీజీ

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని నైమిశారణ్య పీఠాధిపతి, హిందూ ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపకుడు బాల బ్రహ్మానంద స్వామి దర్శించుకొన్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు మల్లికార్జున శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించారు. అనంతరం అమ్మవారి కళావేదికపై దేవీ భాగవతం ప్రవచనం చెప్పారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు, సీహెచ్ నాగ శేషగిరి, ఎం.సుందరరావు, టి.భాగ్యలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, జి.విజయలక్ష్మి, ఎస్.విజయ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి అసెస్‌మెంట్ పరీక్షలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఈ నెల 20 నుంచి జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్‌మెంట్ 3, 2వ సమ్మేటివ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్వీ రవిసాగర్ ఆదేశించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వాట్సప్ గ్రూపుల్లో, ఎంఈఓలకు మెయిల్ ద్వారా పంపిన టైంటేబుల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పీఆర్‌టీయూ నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్వీ రవిసాగర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. మంగళవారం నిర్వహించిన జిల్లా కోఆర్డినేషన్ సమావేశం సందర్భంగా డీఈఓను కలిసిన పీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైన వారికి పోస్టింగులు ఇవ్వాలని కోరారు. జిల్లాలో 274 మందికి పోస్టింగులు ఇస్తున్నారని, మానవతా దృక్పథంతో మిగిలిన 112 మంది క్వాలిఫైడ్‌లకు పోస్టింగులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో పేపర్లు సౌకర్యంగా దిద్దడానికి అనుకూలమైన బల్లలు, ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు ఏర్పాటులో లోపాలు లేకుండా చూడాలన్నారు. ఆఖరి పని దినాల కంటే ముందే పాఠశాలలకు అవసరమైన కాపలాదారుల నియామకం చేపట్టాలని, ఈ వేసవిలో విలువైన పాఠశాలల ఆస్తులను కాపాడాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పువ్వుల ఆంజనేయులు, కేవీవీ సుబ్బారావు ఉన్నారు.

మార్కెట్ యార్డులకు మహర్దశ

- 6 నియోజకవర్గాల్లో అభివృద్ధికి నిధులు మంజూరు
- రూ. 6.76 కోట్ల నిధులతో పనులు
- పీఏసీఎస్‌ల పరిధిలో రూ. 44.76 కోట్లతో గోడౌన్ల నిర్మాణం

జంగారెడ్డిగూడెం: రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోంది. రైతుకు పెట్టుబడి నిధి నుంచి పంట చేతికి వచ్చి అమ్ముకునేంత వరకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి రైతును రాజుగా చేసేందుకు నిర్విరామంగా కృషిచేస్తోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పరిపాలనలో రైతుకు అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తుంది. ఈ క్రమంలో మార్కెట్ యార్డులు, సొసైటీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఈ నిధులతో కొన్ని చోట్ల పనులు జరుగుతుండగా, మరికొన్ని చోట్ల పనులు ప్రారంభం కానున్నాయి.

రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు 6 నియోజవకర్గాల పరిధిలోని మార్కెట్ యార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) పరిధిలో ఎంపీఎఫ్‌సీ (మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్) గోడౌన్‌ల నిర్మాణం కూడా చేపట్టారు. ఏలూరు జిల్లాలోని ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, నూజివీడు, కైకలూరు, చింతలపూడి మార్కెట్ కమిటీల పరిధిలో గోడౌన్లు, షెడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పనకు రూ. 6.76 కోట్లు మంజూరు చేసింది. వీటిలో కొన్ని పనులు ఇప్పటికే ప్రారంభమై పనులు కొనసాగుతుండగా, మరికొన్ని ప్రారంభించాల్సి ఉంది.



దెందులూరు మండలం లక్ష్మీపురం మార్కెట్‌యార్డులో నిర్మించిన వాటర్ ట్యాంక్

శరవేగంగా అభివృద్ధి పనులు

- ఏలూరు జిల్లాలో దెందులూరు మండలం లక్ష్మీపురం మార్కెట్ యార్డులో మంచి నీటి సౌకర్యం కోసం రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ మంజూరు చేయగా, పనులు జరుగుతున్నాయి.
- ఏలూరు మండలంలోని ఏలూరు మార్కెట్ యార్డులో రైతు విశ్రాంతి భవనం మరమ్మతుల నిమిత్తం రూ.5 లక్షలు, నిమ్మకాయల వర్తకం నిమిత్తం జంబోషెడ్ల (షెడ్ నెంబర్ 2, షెడ్ నెంబర్ 3) నిర్మాణానికి రూ.3.30 కోట్లు మంజూరు చేయగా వీటి పనులు జరుగుతున్నాయి. మార్కెట్ యార్డులోని అరటి గెలల షెడ్-4లో సీసీ ఫ్లోరింగ్ నిమిత్తం రూ. 25 లక్షలు మంజూరు చేయగా, పనులు ప్రారంభం కావాల్సి ఉంది. టాయిలెట్ల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు కాగా, ఈ పనులు టెండర్ల దశలో ఉంది.
- ఉంగుటూరు మండలం గణపవరం మార్కెట్ యార్డులో గోడౌన్ మరమ్మతుల నిమిత్తం రూ.8 లక్షలు మంజూరు కాగా, పనులు ప్రారంభం కావాల్సి ఉంది.
- నుజివీడు మండలం నూజివీడు మార్కెట్ యార్డులో గౌడౌన్ 1, 4లో సీసీ ఫ్లోరింగ్ నిమిత్తం రూ.11 లక్షలు మంజూరు కాగా, వీటిలో ఒకదాని పనులు పూర్తయ్యాయి. మరొకటి పనులు జరుగుతున్నాయి.
- కై కలూరు మండలం కైకలూరు మార్కెట్ యార్డులో పశువుల షెడ్డు మరమ్మతులు, నీటి తొట్టెలు, ఫ్లోరింగ్ నిర్మాణం నిమిత్తం రూ.15 లక్షలు మంజూరు కాగా, పనులు ప్రారంభం కావాల్సి ఉంది.
- చింతలపూడి మార్కెట్ కమిటీకి సంబంధించి 4 మండలాల్లో ఉన్న మార్కెట్ యార్డుల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయల కల్పనకు రూ.2.22 కోట్లు మంజూరయ్యాయి.
- చింతలపూడిలో కార్యాలయ భవన మరమ్మతులు, నిర్వహణకు రూ.12 లక్షలు, గోడౌన్, సీడబ్ల్యూ మరమ్మతులు నిమిత్తం రూ. 6.50 లక్షలు మంజూరయ్యాయి.
- జంగారెడ్డిగూడెం యార్డుకు సంబంధించి కార్యాలయ మరమ్మతులు, నిర్వహణకు రూ.7.50 లక్షలు, రెండు పశువుల షెడ్ల నిర్మాణానికి రూ.35 లక్షలు, యార్డు లెవలింగ్, నిర్వహణకు రూ.10 లక్షలు
- లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలోని యార్డులో గోడౌన్-3 నిర్వహణకు రూ.25 లక్షలు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.4 లక్షలు, సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.43 లక్షలు మంజూరయ్యాయి.
- కామవరపుకోట యార్డులో షెడ్డు మరమ్మతులు, నిర్వహణకు రూ.7 లక్షలు, షెడ్డు నిర్మాణానికి రూ.37 లక్షలు, సీసీ రోడ్లకు రూ.35 లక్షలు మంజూరయ్యాయి.

పంట నిల్వకు గోడౌన్లు

ఏలూరు జిల్లాలోని పీఏసీఎస్ పరిధిలోని గోడౌన్‌ల నిర్మాణం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ. 44.76 కోట్లు మంజూరు చేయగా, మొదటి దశలో 44 పీఏసీఎస్‌ల పరిధిలో 76 గొడౌన్లకు రూ.31.80 కోట్లు, రెండో దశలో 18 పీఏసీఎస్‌ల పరిధిలో 18 గోడౌన్లకు రూ.12.96 కోట్లు మంజూరు చేశారు. ఈ గోడౌన్లలో రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు కూడా వినియోగించుకోవచ్చు.



పెదవేగి పీఏసీఎస్ పరిధిలో లక్ష్మీపురంలో నిర్మించిన గోడౌన్

సైకిల్ పోవాలి.. సైకిల్ పోవాలి

టీడీపీ సభలో నోరు జారిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



ద్వారకాతిరుమల: సైకిల్ పోవాలి.. సైకిల్ పోవాలి.. ఈ మాటలన్నది ఏ ప్రతిపక్ష నాయకుడో కాదు.. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, జోన్-2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో టీడీపీ నాయకులు మంగళవారం రాత్రి 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు మొదటి నుంచి ఈ కార్యక్రమాన్ని హంగు చేయాలని, జన సమీకరణ భారీ ఎత్తున జరపాలని అనుకున్నారు. గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ వర్గపోరు తారాస్థాయికి చేరడంతో మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అనుచర గణం ఈ కార్యక్రమానికి దూరంగా ఉంది. జనసమీకరణ లేక ఫ్లాప్ షోగా మారింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సైకిల్ పోవాలి.. సైకిల్ పోవాలని నినాదాలు చేశారు. దాంతో అక్కడున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా షాకయ్యారు. అంతలోనే తేరుకున్న ప్రత్తిపాటి సారీ.. సారీ.. అంటూ తన ప్రసంగాన్ని ముందుకు సాగించారు.

నేడు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఆంధ్రప్రదేశ్ గురుకుల, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈ నెల 12న వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్వీ రవిసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇవే అంశాల్లో ఈనెల 7 నుంచి 11 మధ్య మండల స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించామని, ఆయా పోటీల్లో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఏలూరులోని కోటదిబ్బ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తామన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 14న కలెక్టర్ బహుమతులు అందిస్తారని తెలిపారు.

జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా రఘునందనరావు

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా ఆర్.రఘునందనరావును నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాలకు నూతనంగా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలను నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా రఘునందనరావును ఉమ్మడి పశ్చిమగోదావరి అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా నియమించారు.

13న జిల్లా సమీక్షా కమిటీ సమావేశం

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ఈ నెల 13న జరగనుంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ అధ్యక్షతన ఏప్రిల్ 13 గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. పేదలందరికీ ఇళ్లు, ఉపాధి హామీ-ప్రాధాన్యత భవనాలు, నాడు-నేడు, తాగునీటి సరఫరా- సమ్మర్ యాక్షన్ ప్లాన్, వ్యవసాయం-అనుబంధ శాఖలు, ధాన్యం సేకరణ, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షిస్తారు.

ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి

'సాక్షి'తో కొత్త జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి



ఏలూరు (మెట్రో): ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కొత్త జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అన్నారు. జిల్లా అభివృద్ధి, పరిపాలనపై ఆమె 'సాక్షి'తో మాట్లాడారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చెప్పారు. జిల్లాలో రేషన్‌కార్డులు, పెన్షన్లు, ప్రతి ఒక్క ప్రభుత్వ పథకం అర్హులైన వారికి అందే విధంగాలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

ఎన్నో సంవత్సరాల కల సాకారం

రాష్ట్ర ప్రభుత్వ భూముల రీ సర్వే కార్యక్రమంతో ఎన్నో సంవత్సరాల కల సాకారం అవుతుందన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రీ సర్వే కార్యక్రమం వేగవంతంగా సాగుతుందన్నారు. ఏలూరు జిల్లాలో ప్రతి ఎకరం భూమిని రైతులు ఉపయోగించి సాగు చేస్తారని, ఈ నేపథ్యంలో ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది లేకుండా సరిహద్దులు, భూములు గుర్తిస్తూ, ఎలాంటి వివాదాలకు చోటు లేకుండా భూముల రీ సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

స్పందన ఫిర్యాదుల గుర్తింపు

స్పందన ఫిర్యాదులు నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కువగా స్పందనలో ఫిర్యాదులు ఏ సమస్యపై వస్తున్నాయి, అసలు సమస్యలు ఎందుకు వస్తున్నాయనే వాటిపై దృష్టి కేంద్రీకరించి రానున్న రోజుల్లో ఫిర్యాదులు తగ్గేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు చర్యలు

గతంలో జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టరుగా విధులు నిర్వహించిన నేపథ్యంలో మహిళల ఆర్థికాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక చేయూతతో మహిళలు అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. కొందరు మహిళలకు ఆర్థికంగా సహాయం అందుతున్నా సరైన మార్గంలో ఉపయోగించలేకపోతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారికి నచ్చిన రంగంలో శిక్షణ అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా..

రానున్న వారం రోజుల్లో ధాన్యం సేకరణకు చర్యలు తీసు కుంటామని చెప్పారు. కొనుగోలు, సొమ్ముల చెల్లింపుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఫిష్ ఆంధ్ర యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి

కలెక్టరు పి.ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): ఫిష్ ఆంధ్ర యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని కలెక్టరు పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలోని కలెక్టరు చాంబర్‌లో మంగళవారం ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ల ఏర్పాటుపై సమీక్షించారు. ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఫిష్ అవుట్‌లెట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో గుర్తించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఒక్కొక్కటి రూ.లక్ష విలువైన 245 ఫిష్ అవుట్‌లెట్లలో 190 గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయన్నారు. రూ.10 లక్షల విలువైన యూనిట్లు 16 గుర్తించారని, రూ.20 లక్షల యూనిట్లు నాలుగు గుర్తించారని త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఫిష్ కియోస్కీలు, టూ వీలర్ యూనిట్లు, త్రీ వీలర్ యూనిట్లు, ఆక్వా ల్యాబ్ పెట్టుకునే వారిని గుర్తించి ప్రోత్సహించాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన విద్యార్థులను ఫిష్ కియోస్కీల ఏర్పాటుకు ప్రోత్సహించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిష్ ఆంధ్ర స్టాల్స్ పెట్టుకున్న వారు అందులో ఫుడ్ ప్రాసెసింగ్ చేస్తే వారికి 35 శాతం రాయితీ కల్పిస్తామని కలెక్టరు తెలిపారు. వచ్చేవారం నాటికి నూరుశాతం గ్రౌండ్ చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, ఇన్‌చార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, హార్టికల్చర్ ఏడీఏ దుర్గేష్, మత్స్య శాఖ ఏడీలు రాజ్‌కుమార్, ఆనందరావు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనపై సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న డీఆర్వో కృష్ణవేణి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో 18 నుంచి 50 సంవత్సరాల వయసు గలవారు సంవత్సరానికి రూ.436 బీమా చెల్లిస్తే సాధారణ మరణం సంభవిస్తే రూ.2 లక్షల వరకు బీమా కవరేజ్ చెల్లిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాల నమోదును ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి జూన్ 30 వ తేదీ వరకు జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలలో నమోదుకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామని డీఆర్‌ఓ తెలిపారు. సురక్ష బీమా యోజన పథకంలో 18 నుంచి 70 ఏళ్ల వయసున్న వారు బీమా రుసుం సంవత్సరానికి రూ.20 చెల్లిస్తే యాక్సిడెంట్ మరణానికి రూ.2 లక్షలు చెల్లిస్తారని చెప్పారు. కార్యక్రమం జిల్లా అంతటా ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ బ్యాంకు అధికారులతో సహకరించాలని డీఆర్‌ఓ కె.కృష్ణవేణి కోరారు. కార్యక్రమంలో ఎల్డీఎం వెంకటరమణ, డీఆర్డీఓ పీడీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం





కలెక్టరేట్‌లో జ్యోతిబా పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఆర్టీసీ కార్యాలయంలో మాట్లాడుతున్న ప్రజారవాణా శాఖాధికారి వీరయ్యచౌదరి

భీమవరం(ప్రకాశం చౌక్): మహాత్మా జ్యోతిబా పూలే జాతికి చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిబా పూలే మహనీయుడని కొనియాడారు. బాలికా విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, బాలికల కోసం, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారని ఆమె చెప్పారు. దీనికోసం తన భార్య సావిత్రిబాయిని చదివించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిని చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఇన్‌చార్జ్ జాయింటు కలెక్టరు ఎం.సూర్య తేజ మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తని అన్నారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి మంచి సేవలు అందించాలని సూచించారు.

రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య మాట్లాడుతూ జ్యోతిబా పూలే జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను అంకితం చేశారని చెప్పారు. ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళిగా పేర్కొన్నారు. డీఆర్వో కె.కృష్ణవేణి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలపై పూలే ఎంతో పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో దాసి రాజు, జిల్లా బీసీ సంక్షేమాధికారి గణపతి రావు, వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్యాలయంలో

జ్యోతిబా పూలే జయంతి వేడుకలు భీమవరం ఆర్టీసీ ప్రజా రవాణా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా రవాణాశాఖాధికారి ఎ.వీరయ్య చౌదరి ఆర్టీసీ అధికారులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పూలే మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్లు ఎస్.గిరిధర్ కుమార్, ఎస్.సుబ్బన్నరెడ్డి, ఏలూరి సత్యనారాయణమూర్తి, పీఎస్‌వీఎస్ సత్యనారాయణమూర్తి, ఎల్.గీతావాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఈబీసీ నేస్తం నగదు జమ

రెండో విడత 13,460 మందికి రూ. 20.19 కోట్ల లబ్ధి

భీమవరం(ప్రకాశం చౌక్): పేద, మధ్య తరగతి వర్గాలకే కాదు అగ్రకుల పేదలకు సైతం ఆర్థిక సాయం అందించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకుంటున్నారు. అగ్రకుల పేద, మధ్య తరగతికి చెందిన 45 నుంచి 60 ఏళ్ల వయసు గల మహిళలకు ప్రభుత్వం ఈబీసీ నేస్తం పేరిట ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తుంది. ఇప్పటికే మొదటి విడత సాయం అందించిన ప్రభుత్వం ఈ ఏడాది రెండో విడత సాయాన్ని ఈ నెల 12న అందించనుంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. అదే సమయంలో పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం కలెక్టరేట్‌లో కూడా సీఎం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసిన అనంతరం కలెక్టర్ పి.ప్రశాంతి ఈ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు చెక్కు నమూనా అందజేస్తారు.

రెండో విడత రూ.20.19 కోట్ల జమ

ఈబీసీ నేస్తం రెండో విడత పశ్చిమగోదావరి జిల్లాలో 13,460 మందికి రూ 20.19 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తారు. గతేదాది మొదటి విడత ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 28,470 మందికి రూ.42.70 కోట్లను ప్రభుత్వం జమచేసింది.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమకానున్న మొత్తం (రూ.కోట్లలో)
ఉండి	2,129	3.19
భీమవరం	1,491	2.23
నర్సాపురం	504	0.75
పాలకొల్లు	1,446	2.16
ఆచంట	2,555	3.83
తణుకు	3,278	4.91
తాడేపల్లిగూడెం	2,057	3.08

క్లుప్తంగా

విద్యుదాఘాతానికి చెరువు కాపలాదారుడి మృతి



అనేశ్వర్ మృతదేహం

మండవల్లి: విద్యుదాఘాతానికి గురై చెరువుపై పనిచేసే ఓ కాపలాదారుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. అసోం రాష్ట్రం దేమాజీ జిల్లాకు చెందిన అనేశ్వర్ (22) అనే యువకుడు మండలంలోని నుచ్చుమిల్లిలో సజ్జా బాబి అనే రైతుకు చెందిన రొయ్యల చెరువుపై కాపలాదారుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం చెరువు గట్టుపై పరదాలు కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు చేతికి తగిలి షాక్‌కు గురయ్యాడు. వెంటనే అతనిని కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాబాయి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.రామకృష్ణ చెప్పారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కాళ్ల: కోరిక తీర్చకపోతే చంపుతానంటూ గృహిణిని బెదిరించిన వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏజీఎస్ మూర్తి చెప్పారు. జక్కరానికి చెందిన గృహిణికి యనమదుర్రు గ్రామానికి చెందిన పాలపర్తి అబ్రహం కువైట్ దేశంలో పరిచయమయ్యాడు. ఇటీవల ఇండియాకి వచ్చిన తర్వాత సదరు గృహిణి ఇంటికి రాత్రి సమయంలో వెళ్లి తన కోరిక తీర్చకపోతే కొట్టి చంపుతానంటూ బెదిరిస్తున్నాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేసిందని ఎస్సై తెలిపారు.

‘మంగు’తో కుదేలైన ‘మామిడి’

- ముంచిన ప్రతికూల వాతావరణం
- అంతంతమాత్రంగానే దిగుబడి
- ధర పతనంతోనూ రైతులు డీలా

ఫలాలకు రాజైన మామిడి ఈ ఏడాది మంగుతో కుదేలైంది. ప్రతికూల వాతావరణం మామిడి రైతుల ఆశలను చిదిమేసింది. దీనికితోడు ఉన్న కొద్దిపాటి దిగుబడికి ధర లేకుండా పోయింది. సీజన్ ప్రారంభంలో టన్ను రూ.లక్షల ధర పలకాల్సిన బంగినపల్లి రకం నేడు టన్ను రూ.30 వేలు కూడా పలకడం లేదు. దీంతో మామిడి రైతులు, వ్యాపారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



మామిడి కాయలకు వచ్చిన మంగు



ఈదురుగాలులకు రాలిన మామిడి కాయలు

నూజివీడు: నూజివీడు డివిజన్‌లోని మామిడి తోటల పరిస్థితి ఈ ఏడాది దారుణంగా తయారైంది. నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, చింతలపూడి, టి.నర్సాపురం మండలాల్లో దాదాపు 70 వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఇక్కడ ప్రధానంగా బంగినపల్లి, తోతాపురం (కలెక్టర్), చిన్నరసాలు, పెద్ద రసాల రకాలను రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. మామిడి తోటల్లో డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు పూతలు వచ్చి, ఫిబ్రవరి ద్వితీయార్థం నుంచి మే నెలాఖరు వరకు దిగుబడులు వస్తాయి. అయితే పూత వచ్చిన దగ్గర నుంచి కాయలను మార్కెటింగ్ చేసే వరకు మామిడిని చాలా జాగ్రత్తగా చూసుకుంటూ తెగుళ్లు, చీడపీడలు రాకుండా సస్యరక్షణ చర్యలు తీసుకుంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటేనే రైతులకు ఆదాయం వస్తుంది. కాయలను కోసే లోపల వర్షాలు కురిసినా, గాలిదుమ్ములు వీచినా అంతే సంగతులు.

తామర ఉధృతితో మాడిన పూత

నూజివీడు డివిజన్‌లో ఈ ఏడాది దిగుబడి అంతంతమాత్రంగానే ఉంది. పూతలు ఒక మోస్తరుగా వచ్చినప్పటికీ తామరపురుగుల ఉధృతి కారణంగా పూతంతా మాడిపోయింది. ముదురు వచ్చిన పూత, ఆఖరులో వచ్చిన పూత కొంత మేరకు నిలిచి పిందెలు ఏర్పడ్డాయి. బంగినపల్లి కంటే తోతాపురి రకం కాయల కాపు కొంతమేరకు మెరుగ్గా ఉంది. చిన్న రసాలు, పెద్ద రసాలు కాపు కూడా అంతంతమాత్రంగానే ఉంది.

దెబ్బతీసిన ప్రతికూల వాతావరణం

అయితే మార్చిలో 18 నుంచి 26వరకు కురిసిన అకాల వర్షాలకు మామిడి తోటలకు తీరని నష్టం వాటిల్లింది. దీనికి తోడు ఈదురుగాలులు తోడవ్వడంతో పలు మండలాల్లో మామిడి కాయలు నేలపాలయ్యాయి. నూజివీడు మండలంలో అన్నవరం, వెంకటాద్రిపురం, హనుమంతులగూడెం, మిట్టగూడెం, పడమర దిగవల్లి, తూర్పు దిగవల్లి ప్రాంతాల్లో ఈదురు గాలుల వల్ల మామిడి కాయలు రాలిపోయాయి. అలాగే వర్షాలు పడటం వల్ల మామిడికి మంగు తెగులు ఉధృతంగా ఆశించింది. దీంతో మంగు ఆశించిన కాయలకు ధర పూర్తిగా పతనమై కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొంది. గతేడాది ఇదే సమయంలో టన్ను బంగినపల్లి కాయలకు రూ.40వేల నుంచి రూ.50వేల ధర పలకగా, ఇప్పుడు రూ.10వేల నుంచి రూ.20వేలు మాత్రమే ధర లభిస్తోంది. తోతాపురం పరిస్థితి అయితే టన్ను ధర రూ.8 వేలకు పడిపోయింది. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.

పెరిగిన పెట్టుబడులు

ఏడాదికేడాదికి మామిడికి పెట్టుబడులు పెరుగుతుండగా దిగుబడి తగ్గడం, దానితో పాటు ధరలు కూడా పతనమవుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ట్రాక్టరుతో దుక్కి ఖర్చులు, పురుగుమందుల ధరలు, కోతకూలి, ట్రాన్స్‌పోర్టు కిరాయిలు అన్నీ కలిపితే పెట్టుబడి తడిసిమోపుడవుతుండగా మామిడి కాయలకు ధర మాత్రం పెరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది రైతులు మామిడి తోటలకు డిసెంబర్ నుంచి మార్చి వరకు ఒక్కొక్క తోటకు 10 నుంచి 15 సార్లు పురుగు మందులను పిచికారీ చేశారు. దీంతో వీటికే ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు ఖర్చయ్యాయి. పెట్టుబడి పెరిగినప్పటికీ ఆ స్థాయిలో దిగుబడులు రాకపోవడం, వచ్చిన దిగుబడులకు ధర లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.

ఎకరానికి రూ.40 వేలు పెట్టుబడి పెట్టా



నాకు ఐదు ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. బంగినపల్లి, తోతాపురం రకాలు సాగు చేస్తున్నా. ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టా. అయితే ఈ ఏడాది దిగుబడి అంతంతమాత్రంగానే ఉంది. ధర కూడా ఆశించినంతగా లేదు. దీంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు.

– దోసకాయల రమేష్, పడమర దిగవల్లి, మామిడి రైతు, నూజివీడు మండలం

ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం



ఈ ఏడాది తేనెమంచు పురుగులు, తామర పురుగుల వల్ల పూతమాడిపోవడం, అకాల వర్షాల వల్ల కాయలకు మంగు తెగులు ఆశించడం, ఈదురగాలుల వల్ల కాయలు నేలపాలవ్వడంతో రైతులు కొంత నష్టపోయారు. దీనిపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించాం.

– ఆర్.హేమ, ఉద్యాన అధికారిణి, నూజివీడు

30లోగా మత్స్యకారులు లైసెన్స్ తీసుకోవాలి

పోలవరం రూరల్: గోదావరి నదిలో వేటాడే మత్స్యకారులు తప్పనిసరిగా లైసెన్సు పొందాలని మత్స్యశాఖ సహాయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. పోలవరం గ్రామంలో గోదావరి నదిలో వేట చేసే మత్స్యకారులకు లైసెన్సు తీసుకునే నిమిత్తం అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీ లోగా లైసెన్సును తీసుకోవాలన్నారు. లైసెన్సు లేకుండా వేట చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు ప్రాంతం సమీపంలో మత్స్యకారులు ఎవరూ వేట చేయరాదన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు



బొండాడలో విచారణ చేస్తున్న డీఎస్పీ శ్రీనాథ్

కాళ్ల: పెళ్లి చేసుకుంటానని బాలికను నమ్మించి మోసం చేసిన యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బొండాడలో ఓ 14 ఏళ్ల బాలికను సమీప బంధువైన కుందేటి దుర్గాప్రశాంత్ అనే యువకుడు ఏడాది నుంచి ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి వివాహేతర సంబంధం పెట్టుకోగా, బాలిక గర్భం దాల్చింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో యువకుడిని నిలదీయగా మంచి రోజులు వచ్చాక పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. గర్భం దాల్చిన నేపథ్యంలో ప్రస్తుతం పెళ్లి చేసుకోవాలని అడిగితే నిరాకరిస్తున్నాడంటూ బాధిత బాలిక చేసిన ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏజీఎస్ మూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం భీమవరం డీఎస్పీ శ్రీనాథ్ బాధిత బాలిక ఇంటికి వెళ్లి విచారణ చేసి వివరాలు సేకరించారు.

ఏఎస్సై అంటూ బెదిరింపు.. రూ.50 వేల కాజేత

వేలేరుపాడు: తాను వేలేరుపాడు ఏఎస్సైని అంటూ ఓ ఆగంతకుడు బట్టలషాపు యజమానురాలిని ఫోన్‌లో బెదిరించి యాభై వేలు కాజేశాడు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వేలేరుపాడు ఆటోసెంటర్‌లో ఉన్న బట్టల షాపు యజమాని కళిరెడ్డి మహాలక్ష్మికి 76739 41381 నంబర్ నుంచి సోమవారం సాయంత్రం ఫోన్ కాల్ వచ్చింది. కాల్ లిఫ్ట్ చేయగా తాను వేలేరుపాడు ఏఎస్సైనని, అర్జెంట్‌గా యాభైవేలు కావాలంటూ ఓ వ్యక్తి బెదిరించాడు. దీంతో షాపు యజమాని మహాలక్ష్మి యాభైవేల రూపాయలు రూపీ పే యాప్ ద్వారా అతని బ్యాంక్ ఎకౌంట్ నంబర్ 52172706772, ఎస్‌బీఐఎన్0020563 ఐఎఫ్‌ఎస్‌సీ నంబర్‌కు నగదు బదిలీ చేసింది. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో విచారించగా, ఫోన్ చేసింది వేలేరుపాడు ఏఎస్ఐ కాదని తేలడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్‌కు ఎమ్మెల్సీ జయమంగళ వినతిపత్రం అందజేత



కొల్లేరు సమస్యలపై కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, రైతులు

ఏలూరు (మెట్రో): కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మంగళవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్‌ను రైతులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కొల్లేరు సరస్సు ఏరియాలో ప్రభుత్వం స్వాధీనపరచుకున్న జిరాయితీ భూములకు, షరతు పట్టా భూములకు నష్టపరిహారం చెల్లించాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలని, 1999 అక్టోబర్ ఐదో తేదీన నోటిఫికేషన్ విడుదల అయ్యేనాటికి ఉన్న రహదారులను అభివృద్ధి చేయాలని, అన్ని ప్రధాన జనావాసాలను కలుపుతూ ఉన్న రోడ్లు, కాలువలు, డ్రెయిన్ల నిర్వహణపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయాలని కోరారు. నోటిఫికేషన్‌లో కైకలూరు, మండవల్లి మండలాల్లో కొల్లేరు అభయారణ్యం విస్తీర్ణంలో అధికంగా మార్కింగ్ చేసిన భూమిలో రైతుల భూములను రైతులకు అప్పగించాలని, మిగిలిన భూమిని నిరుపేదలకు అందించాలని కలెక్టర్‌ను కోరారు.

గడపగడపకు సంక్షేమం



కాళ్ల: కోపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

కాళిదాసుకు రంగస్థల పురస్కారం



గరికపాటి కాళిదాసుకు రంగస్థల పురస్కారం అందిస్తున్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు, గరకపాటి ఆర్ట్స్ థియేటర్ వ్యవస్థాపకుడు గరికపాటి కాళిదాసుకు వైకే నాగేశ్వరరావు స్మారక రంగస్థల పురస్కారం లభించింది. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో యువకళావాహిని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రదాన కార్యక్రమంలో కాళిదాసుకు ఈ పురస్కారం అందచేశారని గరికపాటి ఆర్ట్స్ థియేటర్ ప్రతినిధులు ఏలూరులో మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తమ గరికపాటి ఆర్ట్స్ సంస్థ ద్వారా దాదాపు 300 సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన రంగస్థల కళాకారులకు, కళలకు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా కాళిదాసుకు ఆ పురస్కారం లభించిందన్నారు. కాళిదాసుకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, సినీ నటుడు సుబ్బరాయ శర్మ, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, యువకళావాహిని అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు పురస్కారం అందచేసి ఘనంగా సత్కరించారన్నారు. పురస్కారం అందుకున్న కాళిదాసును సినీ విజ్ఞాన విశారద ఎస్వీ రామారావు, సాహితీవేత్త మైలవరపు గురుశర్మ, నంది అవార్డు గ్రహీత ఎండీ ఖాజావలీ, సాహిత్యమండలి ప్రధాన కార్యదర్శి పుల్లాభొట్ల పురుషోత్తం అభినందించారు.

డివైడర్‌ను ఢీకొని మోటార్ సైక్లిస్టు దుర్మరణం

రామవరప్పాడు (గన్నవరం): మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తూ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఏలూరు పడమరవీధికి చెందిన తవిటి నాయుడు (45) గతంలో జ్యూట్ మిల్లులో పనిచేశాడు. విజయవాడ కంసాలిపేటలో తనకు తెలిసిన వారు చనిపోవడంతో పరామర్శించేందుకు మంగళవారం మోటార్‌సైకిల్‌పై వచ్చాడు. అనంతరం తిరుగు ప్రయాణమయ్యాడు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను తల ఢీకొని ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రపంచ రికార్డుల్లో నమోదుపై రమావతికి అభినందన



కొల్లి రమావతిని అభినందిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించిన తాడేపల్లిగూడెంకు చెందిన కొల్లి రమావతి నాలుగు ప్రపంచ రికార్డులు సాధించారు. కవులు, కళాకారులతో తిరుపతిలోని మహతి క్షేత్రంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని 48 గంటల పాటు నిరవధికంగా వేదిక అంతర్జాతీయ సమన్వయకర్త, కన్వీనర్ కొల్లి రమావతి నిర్వహించి రికార్డు సాధించింది. ఈ సందర్భంగా నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కల్చరల్ అసోసియేషన్ బుక్ ఆఫ్ రికార్డులలో రమావతి పేరు నమోదైంది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. సుమారు 2 వేల మంది కవులు, కళాకారులు పాల్గొన్నారు. రికార్డులు సాధించిన రమావతిని ఈ సందర్భంగా మంగళవారం పలువురు అభినందించారు.

1998 డీఎస్సీ కౌన్సెలింగ్‌కు సహకరించండి



ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మాట్లాడుతున్న డీఈఓ రవిసాగర్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరులో బుధవారం నిర్వహించనున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల కౌన్సెలింగ్ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించడానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు సహకరించాలని ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్వీ రవిసాగర్ కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులతో నిర్వహించిన కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కనీస టైమ్ స్కేల్‌లో పనిచేయడానికి అంగీకరించిన 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని, ఈ మేరకు అర్హులైన 274 మంది అభ్యర్థుల వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో ఇప్పటికే పొందుపరిచామన్నారు. దీంతో పాటు త్వరలో ప్రారంభం కానున్న 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం సజావుగా సాగేలా తోడ్పాటు అందించాలని కోరారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ కౌన్సెలింగ్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని, మూల్యాంకనం విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలకు సంబంధించి ప్రాతినిధ్యం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గెడ్డం సుధీర్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రవికుమార్, పీవీ నరసింహారావు, డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.వెంకటేశ్వరరావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రెడ్డిదొర, ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గులోతు కృష్ణ, ఆపస్ రాజ్‌కుమార్ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లో బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పర్యటించనున్నారని తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 గంటలకు పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో పొలంబడి, 10.30 గంటలకు తాడేపల్లిగూడెం మండలం పట్టింపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం,సాయంత్రం లింగారాయుడిగూడెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొంటారన్నారు. అధికారులు, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు నెలల తరబడి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న టెక్నికల్ కార్మికులను గుర్తించి వారికి జీతాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు, సీఐటీయూ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టింపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పట్టింపాలెం రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఉదయం 11 గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు ఏడీఏ పి.మురళీకృష్ణ తెలిపారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అధికారులు, వీపీఏలు, ఆర్‌బీకే ఇన్‌చార్జ్‌లు పాల్గొనాలని కోరారు.

డిగ్రీ ద్వితీయ, తృతీయ పరీక్షా ఫలితాలు విడుదల

తణుకు టౌన్: తణుకులోని ఎస్‌కెఎస్‌డీ మహిళా అటానమస్ కళాశాల డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో 82 శాతం, తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి విడుదల చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ బార్ సంఘం అధ్యక్షుడిగా పొట్ల సురేష్

తణుకు అర్బన్: తణుకు బార్ అసోసియేషన్ ఎస్సీ,ఎస్టీ,బీసీ బార్ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు న్యాయవాది పొట్ల సురేష్ తెలిపారు. అధ్యక్షుడిగా పొట్ల సురేష్, ఉపాధ్యక్షుడిగా ఏలూరి చిట్టి మోసే, కార్యదర్శిగా ఉండ్రాజవరపు రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శిగా జ్యోతిబాబు, కోశాధికారిగా బద్ద గణేష్ ఎన్నికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు నేతల సోమేశ్వరరావు, జి. అంబేద్కర్ పాల్గొన్నారు.

నేడు నీలాద్రిపురంలో విద్యుత్ సరఫరా నిలుపుదల

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని నీలాద్రిపురం సబ్ స్టేషన్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పు నిమిత్తం బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్‌శాఖ డీఈ ఎస్.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సబ్‌స్టేషన్‌పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కె.పెంటపాడులో పారిశుధ్యం అధ్వానం

పెంటపాడు: మండలంలోని కె. పెంటపాడులో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. వేసవిలోనే పలు ప్రాంతాలు చెత్త మయం, డ్రైనేజీ నీటివల్ల బురద మయంగా తయారయ్యాయి. గ్రామాల్లో చెత్త సేకరణ సరిగాలేదని గ్రామస్తులు చెబుతున్నారు. సేకరించిన చెత్తను రోడ్డు పక్కనే వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో ఒక పక్క ఉక్కపోత తోపాటు, దోమలు కూడా విపరీతంగా చెలరేగడంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ఇరగవరం: జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో పి.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగలవారం మండలంలోని 21 గ్రామాల్లో పని చేస్తున్న గ్రామ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈనెల 19వ తేదిలోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సీనియర్ అసిస్టెంటు మూర్తి , కార్యదర్శి వై ముని రాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పాలన

- జగనన్నను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలి
- ఊరూరా ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలు


తణుకులో లబ్ధిదారులకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ బ్రోచర్లను అందిస్తున్న సుద్దుల పాండు, గృహసారథులు


దువ్వలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


అత్తిలిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పి.రామరాజు


14వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో బొడ్డు సాయిబాబా తదితరులు


జగన్నాథపురం గ్రామంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చంద్రిక


కోరిమిల్లిలో ఓ ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న బ్రహ్మానందం, తదితరులు

తణుకు అర్బన్: రాష్ట్రంలో నాలుగేళ్లుగా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మంగళవారం తణుకు మునిసిపాలిటీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. గృహసారథులు తమకు అప్పగించిన ఇళ్లకు వెళ్లి వారికి సంక్షేమ పథకాలను తెలపడంతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలపై లబ్ధిదారుల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వారి ఇంటి గుమ్మానికి జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌లను అతికించారు. మునిసిపాలిటీలోని 34 వార్డుల్లోను ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

గ్రామాల్లో ఉత్సాహంగా నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం

తణుకు టౌన్: వైఎస్సార్‌సీపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, నాయకులు ఉత్సాహంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు గ్రామాల్లో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తణుకు రూరల్ మండలం వేల్పూరు, దువ్వ, తేతలి, మండపాక, మహా లక్ష్మీ చెరువు, యర్రాయి చెరువు, ముద్దాపురం, కోనాల గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీఎస్ కన్వీనర్ కరిబండి రాజేష్, గృహ మిత్రాలు, గ్రామ సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు సచివాలయాల పరిధిలోని ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రుద్ర .ధనరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, దువ్వ గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, ఉప సర్పంచ్, నాయకులు ముళ్లపూడి బాబూరావు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ మిత్రులు, తేతలి గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, రైతు విభాగం ప్రదాన కార్యదర్శి సరెళ్ల కృపావరం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, రాచర్ల సూర్యారావు, మాజీ సర్పంచ్ కోట నాగేశ్వరరావులతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ మిత్రలు, వలంటీర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూరు గ్రామంలో..

తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, నాయకులు మంగళవారం వేల్పూరు గ్రామంలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌లో ఉత్సాహంగా పాల్గొంటున్న వైసీపీ శ్రేణులు

అత్తిలి: మండలంలో గ్రామగ్రామాన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పాలనపై ప్రజల నుంచి సమాచారం రాబట్టి ఇంటి గుమ్మానికి జగన్ స్టికర్లను అతికిస్తున్నారు. అత్తిలి మండలంలోగల 18 గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. అత్తిలిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు రంభ సూరిబాబు, కోరుకొల్లు వెంకట్రావు, గారపాటి నాగరాజు, గంటా నాగరాజు, సబ్బితి రాజేష్, పెచ్చెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

జగనన్నే మనందరి భవిష్యత్..

తాడేపల్లిగూడెం అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో జగన్‌కే మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు బొడ్డు సాయిబాబా అన్నారు. స్థానిక 14 వార్డులో మా నమ్మకం జగనన్నే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అవసరమైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల మనస్సులను గెలుచుకున్న సీఎం జగన్

తాడేపల్లిగూడెం రూరల్: ప్రజల మనస్సు గెలుచుకున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని జగన్నాథపురం సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక అన్నా రు. మంగళవారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రిక మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారు. అన్ని పథకాలను మహిళల పేరున ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం బాగుంటుందని నమ్మే వ్యక్తి జగన్ అని కొనియాడారు. ఎమ్పీటీసీ నార్ని రవికాంత నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్‌పై ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పగ్గాలు కట్టబెడతామని ప్రజలే స్పష్టం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అద్దాల గోపీకృష్ణ, చిట్టూరి భాస్కరరావు, తమ్మాబత్తుల సత్యనారాయణ, పాతూరు నాగరాజు, నీలం నరసింహమూర్తి, మందపాటి విశ్వనాథం, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. కడియద్ద, కుంచనపల్లి, అప్పారావుపేట, పుల్లాయగూడెం, చినతాడేపల్లి గ్రామాల్లోనూ జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

పెంటపాడు మండలంలో...

పెంటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో జోరుగా సాగింది. సీఎం జగన్‌తో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల పూర్వాధ్యక్షులు, మాజీ సర్పంచ్ వల్లూరి బ్రహ్మానందం పేర్కొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరిమిల్లి సొసైటీ అధ్యక్షుడు చుండూరి సర్వేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ముప్పిడి సరోజని, యూత్ అధ్యక్షుడు చిలకా నాగరాజు, మాముదూరి వెంకట్రావు, ముప్పిడి సుబ్బారావు, ఖండవల్లి ప్రసన్న, మాండ్రు తులసి, గృహసారథులు పాల్గొన్నారు. వల్లూరుపల్లి గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు కుంచే సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మడిపల్లి పుష్పావతి, ఎస్సీ నాయకులు వసంతాడ జోగేంద్ర, రావిపాడులో సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు పెన్నాడ సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు దేవ వెంకటరమణ కొండేపాడులో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలా గణపతి, త్రిసభ్యకమిటీ సభ్యుడు దేవరశెట్టి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు డి. సత్యనారాయణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మద్రే కృష్ణమూర్తి, మీనవిల్లూరు, రాచర్ల గ్రామాలలో పార్టీ బీసీసంఘ నాయకులు చింతపల్లి శ్రీనివాస్, వాకా వెంకటసుబ్బారావుల ఆధ్వర్యంలో, పెంటపాడులో పార్టీ నాయకులు రెడ్డి సూరిబాబు, కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, నల్లమిల్లి అంజిరెడ్డి, కె. భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా....

ఇరగవరం: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం జోరుగా సాగుతుంది. గోటేరు, కె ఇల్లిందలపర్రు గ్రామాల్లో నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకులు గోగి బాబీ, సర్పంచ్ గాయత్రీ, ఎంపీటీసీ రాజేశ్వరి, నాయకులు కిషోర్ సుబ్రహ్మణ్యం ,అన్నా బత్తుల బాబ్జి, అడబాల గంగావతి, ఆయా గ్రామాల్లోని నాయకులు ,సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ పన్ను చెల్లించొచ్చు

తాడేపల్లిగూడెం: ముందస్తు పన్ను చెల్లింపుల ద్వారా ఐదుశాతం రాయితీ పొందవచ్చని కమిషనర్ బి.బాలస్వామి తెలిపారు. చెల్లించాల్సిన ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, 2023–24 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ ఒకటోతేదీనుంచి 2024 మార్చి 31 వరకు చెల్లించాల్సిన పన్ను అడ్వాన్సుగా చెల్లిస్తే ఐదుశాతం రాయితీ పొందవచ్చన్నారు. సెలవు రోజుల్లో కూడా ఈ పన్ను కట్టించుకోడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అధికారి కోరారు.

సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ


రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు వట్టికూటి సూర్యనారాయణ

అత్తిలి: వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా సాగు చేపట్టడంతో సాగు ఖర్చులు తగ్గి, మంచి ఆదాయాన్ని పొందవచ్చని సొసైటీ అధ్యక్షుడు వట్టికూటి సూర్యనారాయణ చెప్పారు. అత్తిలి మండలం ఉనికిలి గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీపై రైతులకు పవర్‌టిల్లర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను సబ్సిడీపై అందిస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన విఘ్నేశ్వర జేఎల్‌జీ గ్రూపుకు రెండు పవర్ టిల్లర్లు, 9 బ్యాటరీ స్ప్రేయర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి టీకే రాజేష్, ముదునూరి రవిరాజు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

భూసర్వేకు ప్రజలు సహకరించాలి

అత్తిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సంపూర్ణ భూహక్కు, భూరక్ష కార్యక్రమంలో భాగంగా డ్రోన్ సర్వే ప్రక్రియకు ప్రజలు సహకరించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ కోరారు. స్థానిక ఎస్వీఎస్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జగనన్న సంపూర్ణ భూహక్కు, భూరక్షకు సంబంధించి డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని సర్పంచ్ గంటా విజేతనాగరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన మాట్లాడుతూ జగనన్న భూహక్కు, భూరక్ష ద్వారా గ్రామాల్లో పొలాలు, ప్రభుత్వ ఆస్తులు, గృహాలు, గ్రామ కంఠంలోని భూముల సర్వే చేయబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, బీసీసెల్ మండల అధ్యక్షుడు రంభ సూరిబాబు, వార్డు సభ్యులు గారపాటి నాగరాజు, యడ్లపల్లి మణికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు కంకటాల సతీష్, లోకం సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రతి ఆర్బీకే పరిధిలో మట్టి నమూనాల సేకరణ

తాడేపల్లిగూడెం రూరల్: జిల్లాలో ప్రతీ ఆర్బీకే పరిధిలో మట్టి నమూనాలు సేకరించనున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రామన్నగూడెంలో వ్యవసాయ అధికారులు, ఆర్బీకే ఇన్‌ఛార్జీలకు ఒక రోజు శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధారంగానే ఎరువులు, పురుగు మందులు వాడాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కరుణశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూసార పరీక్షలను వినియోగించుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నూనె శ్రీనివాస్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్షా కేంద్రం ఏడీఏ హేమకుమారి, ఏడీఏ పి.మురళీకృష్ణ, మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్, జిల్లాలోని ఏడీఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్బీకే వీఏఏలు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

పెంటపాడు: శ్రీరామనవమి ఉత్సవాలు ముగింపు పురస్కరించుకొని మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం భారీగా అన్నసమారాధనలు జరిగాయి. పెంటపాడు రెడ్ల రామాలయం, ప్రత్తిపాడు కోదండ రామాలయాల వద్ద జరిగిన అన్నసమారాధనలలో భక్తులు సుమారు ఏడు వేల మంది ప్రసాదం స్వీకరించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన అన్నసమారాధనలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు నల్లమిల్లి విజయానందరెడ్డి, పెంటపాడు గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు భాస్కరరెడ్డి, కర్రి పృధ్వీకుమార్‌రెడ్డి, రెడ్డి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు గ్రామంలో మజ్జి అప్పారావు, తూము చిన్న గ్రామ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు పునరంకితమవుదాం



అత్తిలిలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు


వేల్పూరులో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పోలేపల్లి వెంకట ప్రసాద్, తదితరులు


తణుకులో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సుబ్బారావు తదితరులు


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు కొలుకులూరి ధర్మరాజు

అత్తిలి: నవ సమాజ నిర్మాణానికి మనమందరం భాగస్వాములవుదామని, అదే మహాత్మా జ్యోతిరావుపూలేకి ఇచ్చిన ఘనమైన నివాళి అని ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకను వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అత్తిలి కాలువగట్టుపై ఉన్న జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు అద్దాల జానకి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే స్త్రీల విద్యకోసం 1848లో బాలికా విద్యాపాఠశాలను స్థాపించి, మహిళా ఉపాధ్యాయురాలి అవసరాన్ని గుర్తించి తనభార్యకు అక్షరాభ్యాసం చేసి పాఠాలు చెప్పించిన మహోన్నతమూర్తి అని శ్లాఘించారు. బీసీసెల్ మండల అధ్యక్షుడు రంభ సూరిబాబు మాట్లాడుతూ సమాజం కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయుల అడుగుజాడల్లో నడిస్తేనే సమ సమాజ స్థాపన సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, బూత్ కన్వీనర్ గారపాటి నాగరాజు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుల చినబాబు, కంకటాల సతీష్, చిటకన వెంకట్రావు, కాగసాని అబ్బులు, దాసరి శ్రీను, కోరుకొల్లు వెంకట్రావు, ఒమ్మి దుర్గాప్రసాద్, స్వామి, కడియాల సత్యనారాయణ రాజు, గొర్లె రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

తణుకు టౌన్: సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తణుకు రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేల్పూరు గ్రామంలోని పీబీఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వేల్పూరు సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి హైమా, చంద్రు శ్యామల, విజయదుర్గ,లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని దువ్వ, తేతలి, ముద్దాపురం, కోనాల గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

తణుకు అర్బన్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్‌సీపీ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక రాష్ట్రపతి రోడ్డులోని ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాటుపడిన పూలే ఆశయాలు, ఆలోచనలను మననం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అదే స్ఫూర్తితో పరిపాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, కర్రి కాశీరెడ్డి, గుబ్బల సూర్యచంద్రరావు, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, సుద్దుల పాండు, సామంతుల అప్పారావు, తాటిపర్తి వాసు, సంగిరెడ్డి శ్రీనివాస్, కడిపూడి చంద్రరావు, డోలా సింహాద్రి, కట్టా కిషోర్ పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అద్దాల నరసింహారావు ఆధ్వర్యంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు భోగిల్లి శివరామకృష్ణ, నాయకులు అమాలపురం వెంకన్న, బొద్దాని శ్రీనివాస్, పెనుగొండ ఆంజనేయులు చేతుల మీదుగా పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి నివాళ్లులర్పించారు. పూలే జయంతి సందర్భంగా పట్టణంలో పూలే విగ్రహానికి దళిత మక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ వాసు, సురగాల రాంబాబు, దేపల్లి సుబ్బారావు, మంగరావు, వెంకటేష్, నరేష్ తదితరులు నివాళ్లులర్పించారు. ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కేవీ చలం అధ్యక్షతన పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యదర్శి పి.కుమారస్వామి, కోశాధికారి పీవీ పరమాత్మ, డిప్యూటీ గవర్నర్ ప్రవా శ్రీనివాస్, వనచర్ల ప్రసాద్, ఏఆర్‌కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు జరిగాయి. సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, వైఎస్సార్ సీపీ నాయకులు కొలుకులూరి ధర్మరాజు, చెన్న జనార్ధన్‌రావు, తాత శ్రీనివాస్, బండారు బెనర్జిబాబు, కేశవభట్ల విజయ్ తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు.

ఘనంగా జోతిరావు పూలే జయంతి

ఇరగవరం: మండలంలో పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వార్గల ఆశాజ్యోతి పూలే అని పేర్కొన్నారు. పూలే ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.